నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
సిద్దిపేట
సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023
SIDDIPET
పేజీలు : 12
PAGES



ఆదివారం రాత్రి సిద్దిపేట కోమటిచెరువు వద్ద సద్దుల బతుకమ్మ సంబురాల్లో మహిళలతో మంత్రి హరీశ్‌రావు

మధ్య పేజీల్లో..



# పూలసింగిడి

## అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురం

### బతుకమ్మలను పేర్చి ఆడిపాడిన ఆడబిడ్డలు

### పల్లెలు, పట్టణాల్లో పండుగ వాతావరణం

### సందడి చేసిన హరీశ్‌రావు దంపతులు

- ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసిన వేడుకలు
- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- విద్యుత్ కాంతులతో జిగేలుమన్న చెరువుకట్టలు
- పల్లెల్లో మార్మోగిన రామక్క పాట

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. ఎంగిలిపూలతో ప్రారంభమైన బతుకమ్మ పండుగ ఆదివారం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగిసింది. జిల్లావ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. చెరువుకట్టల వద్ద ప్రభుత్వం లైటింగ్స్ ఏర్పాటు చేసింది. బతుకమ్మలు నిమజ్జనం చేసే చెరువులకు ప్రత్యేకంగా బతుకమ్మ మెట్లను రంగులతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పేర్చిన బతుకమ్మలను గ్రామ, పట్టణ చావిడిలు, చెరువుకట్టల వద్ద సాయంత్రం ఉంచి మహిళలు బతుకమ్మ ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ తీరొక్క పాటలు పాడారు.సిద్దిపేట కోమటిచెరువు వద్ద సద్దుల బతుకమ్మ సంబురాల్లో మంత్రి హరీశ్‌రావు దంపతులు పాల్గొని సందడి చేశారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల తదితర పట్టణ ప్రాంతాల్లో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

– సిద్దిపేట, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



ఆదివారం రాత్రి సిద్దిపేట కోమటిచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

# విజయీభవ

- జిల్లావ్యాప్తంగా శమీ పూజకు ఏర్పాట్లు
- సొంతూళ్లకు చేరుకున్న జనంతో పల్లెల్లో సందడి
- పాలపిట్ట దర్శనం.. శుభాలకు చిహ్నం
- కొనుగోళ్లతో మార్కెట్లు కిటకిట

నేడు విజయదశమి



3

చేర్యాలలో జమ్మి చెట్టు వద్ద పూజలు చేస్తున్న వేద పండితులు, ప్రజలు (ఫైల్)

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి. సోమవారం జిల్లావ్యాప్తంగా దసరా వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఆలయాలతో పాటు జమ్మి చెట్టు వద్ద శమీ పూజలు నిర్వహించనున్నారు. పరిశ్రమలు, దుకాణాలతో పాటు వాహనదారులు ఆయుధ పూజలు చేయనున్నారు. ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన వాళ్లు కుటుంబసభ్యులతో తిరిగి రావడంతో గ్రామాలు, పట్టణాలు కళకళలాడుతున్నాయి. ఆదివారం దుస్తులు, గృహోపకరణాలు, పండుగ సామగ్రి, పటాకుల కొనుగోళ్లతో మార్కెట్లు సందడిగా మారాయి.

– చేర్యాల, అక్టోబర్ 22

# ప్రగతికే పట్టం కట్టాలి

- అభివృద్ధి చేశాం... ఆశీర్వదించండి
- సంక్షేమ పథకాలతో పేదలకు లబ్ధి
- తెలంగాణ రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- ముంగిస్‌పల్లిలో బీజేపీ, కాంగ్రెస్‌కు షాక్
- మెదక్ ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు



3

బీఆర్ఎస్‌లో చేరిన రాయపోల్ మండలం ముంగిస్‌పల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలతో బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి